ప్రభాత

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాల వార్తలుగా..

31.5.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 3 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Karimnagar Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

కమిషన్ ముందు చర్చించే అంశాలపై కేసీఆర్ చర్చలు

హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్



02



## బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

### వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి

స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం

మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం

ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కాన్పూర్,మే 30 :** ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ

మిగతా 2 లో





## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

సుప్రీం ఆదేశాలు జారీ

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు



02

ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ

కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం

కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ

ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం

మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం

భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు

కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన



## హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్ధిదారులు

వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



.. వివరాలు 2లో



## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

నేవీ మౌనంగా ఉంటూనే శతృవుకు దడ పుట్టించింది

ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

**న్యూఢిల్లీ,మే 30 :** పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి

మిగతా 2 లో

## సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా



03

### ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా

పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా

రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన

పాక్‌కు మద్దతగా మాట్లాడడం దుర్మార్గం

కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు.

## ఆపరేషన్ కగార్ దుర్మార్గం

నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం

బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డ కవిత



.. వివరాలు 2లో



## కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి

బీఆర్‌ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కేటీఆర్ ప్రసంగం

.. వివరాలు 3లో

## కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్



04

ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే

రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్

## కవిత పంచాయితీలో బీజేపీని ఎందుకు లాగుతారు

బీఆర్‌ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు



04

పదేళ్ల దోపిడీ చేసి...

ఉద్యమకారులను అన్యాయం చేశారు

కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది

దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి

పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం

మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు



వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోదీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు

కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

**కమిషన్ ముందు చర్చించే అంశాలపై కేసీఆర్ చర్చలు**

**హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్**



**గజ్వేల్,మే 30 :** కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

**ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ**

**కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం**

**కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ**

**ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,మే 30 :** కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ర్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయి కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

## ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

**వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ**

**పట్నా,మే 30 :** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బీహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నెరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తాము అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

**మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం**

**భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు**

**కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన**



**శ్రీనగర్,మే 30 :** పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఉగ్రదాడులతో అపాలనుకుంటే కఠినంగా జవాబిస్తామని హె÷-చరించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్‌ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్‌ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్‌ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.



## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

మొదటి పేజీ తరువాయి

ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

**ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా**

**పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా**

**రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన**

**పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం**

**కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు**

**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ,మే 30 :** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు.



ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.


# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

**సుప్రీం ఆదేశాలు జారీ**

**న్యూఢిల్లీ,మే 30 :** నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది. అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు- చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

**150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత**



**హైదరాబాద్,మే 30 :** హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయట పడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్‌ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి

**బీఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు**

**లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు**

**తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కేటీఆర్ ప్రసంగం**




**హైదరాబాద్,మే 30 :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ- కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.



# 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్దిదారులు

**వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,మే 30 :** ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యా యని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాంఅని మంత్రి తెలిపారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

**ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి**

**బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు**

**మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు**

**హైదరాబాద్,మే 30 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# ఆపరేషన్ కగార్ దుర్మార్గం

**నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం**

**బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత**



**మంచిర్యాల,మే 30 :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వారితో చర్చలు జరపకుండా మట్టుబెట్టే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. శుక్రవారం మంచిర్యాలలో పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కవిత పంచాయితీలో బీజేపీని ఎందుకు లాగుతారు

బీఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు

పదేళ్ల దోపిడీ చేసి... ఉద్యమకారులను అన్యాయం చేశారు

కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది

దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి

పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం

మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు



**హైదరాబాద్,మే 30 :** కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷-లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘు నందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపు కోవడానికి సిద్దంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్య కర్త లు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలా గే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్ను తు న్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్ చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్దలు కొట్టినట్లు- చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లా గొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టు కుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోం ది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్‌లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు. భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేందుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు- ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని రఘునందన్ రావు అన్నారు.

## కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది

ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే

రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్



**హైదరాబద్,మే 30 :** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

## కరీంనగర్ నుంచే నాపై దాడి

బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు

కవిత వ్యాఖ్యలకు సమర్థన

**హైదరాబాద్,మే 30 :** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో మరోసారి చర్చకు దారి తీసింది.కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్థించారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## పాక్ ఎజెండాను మోస్తున్న కాంగ్రెస్

సిఎం రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

మండిపడ్డ బిజెఎల్‌పినేత మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,మే 30 :** రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు- ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే- పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాథేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం


పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం



**న్యూఢిల్లీ,మే 30 :** ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయి-నవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

## రాహుల్‌ను విమర్శించే స్థాయా నీది

ఎంపి రఘునందన్‌పై జగ్గారెడ్డి విమర్శలు



**హైదరాబాద్,మే 30 :** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై రఘునందన్ రావు పరిధి దాటి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో జగ్గారెడ్డి మాట్లాడారు. ఏది పడితే అది మాట్లాడవద్దని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మొట్టికాయలు వేస్తే.. రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతు న్నారని చెప్పారు. రాహుల్ గాంధీని విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు కాంగ్రెస్ చరిత్ర గురించి రఘునందన్‌కి ఏం తెలుసని జగ్గారెడ్డి ప్రశ్నించారు. 544 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని గుర్తుచేశారు. రఘునందన్ ఇంకోసారి రాహుల్ గాంధీ గురించి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని హెచ్చరించారు. బీజేపీ నేతలు చిల్లరగా మాట్లాడితే తాను ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. పీఏసీ కమిటీ-లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనకి ఏ కమిటీ-లో అవకాశం ఇచ్చినా సంతోషమేనని తెలిపారు. గాంధీ భవన్‌లో ఏ చిన్నపదవి ఇచ్చినా చేస్తానని స్పష్టం చేశారు. సీనియర్లకు అడ్వైజరీ కమిటీలో చోటు కల్పించడం మంచి పరిణామమని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## టైరు పేలి బస్సు దగ్ధం

**సూర్యాపేట,మే 30 :** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళు ్తండగా ప్రైవేటు- ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మే 30 :** ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# కంటితుడుపు మద్దతు ధరలు

## ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి



**న్యూఢిల్లీ,మే 30 :** వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేశమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు– ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు– వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప – రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే– మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు–బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 – 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.

కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే– దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం

### ఆ ప్రాంత ఇప్పుడు దేశంలో మమేకం అయ్యింది

### అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది

### కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్



**న్యూఢిల్లీ,మే 30 :** జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు– ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా–టైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేధావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు– చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ సైతం ఆర్టికల్ 370 రద్దును స్వాగతించడం పట్ల ఆ పార్టీ అధిష్టానం ఆయనపై ఎలా వ్యవహరిస్తుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# శనీశ్వర అనుగ్రహం పొందాలి !

**(ఆధ్యాత్మిక చింతన )**



శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే ల శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం–అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని ల అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందుకంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా వద్దనుకోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పాలతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమంతారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.




# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరు–పాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

## పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

**పాట్నా,మే 30 :** ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డ్‌లు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగేముందుకు సాగాలని ఆకాంక్షించారు.








# వన్డే చరిత్రలో ఇంగ్లాండ్ అరుదైన ఘనత

అంతర్జాతీయ వన్డే క్రికెట్ చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్?తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది.ఈ మ్యాచ్?లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాబెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్? డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు.అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్?లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్?లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్?తో తొలి మ్యాచ్?లోనే ఇంగ్లాండ్? రెండు వరల్డ్? రికార్డ్?లు ఖాతాలో వేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్?లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది. అంతర్జాతీయ వన్డే క్రికెట్? చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్?హామ్? వేదికగా విండీస్?తో తొలి మ్యాచ్? జరిగింది. ఈ మ్యాచ్?లో వెస్టిండీస్?పై ఇంగ్లాండ్? 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. ఈక్రమంలోనే ఇంగ్లాండ్ రెండు వరల్డ్? రికార్డ్‌లు సాధించింది. ఈ మ్యాచ్?లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాబెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్? డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు.అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్?లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్?లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్?తో తొలి మ్యాచ్?లోనే ఇంగ్లాండ్? రెండు వరల్డ్? రికార్డ్?లు ఖాతాలో వేసుకుంది.ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్?లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది.

# ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ లో వరల్డ్ రికార్డ్

## జ్యోతి యర్రాజీ వరుసగా రెండో స్వర్ణం




ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భారత్ అదరగొడుతోంది. గురువారం ఒక్కరోజే భారత అథ్లెట్లు మూడు స్వర్ణాలు సాధించగా, మొత్తం ఆరు పతకాలు వచ్చాయి. తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి వరుసగా రెండో స్వర్ణం సాధించింది. అవినాశ్ సాబ్లే, జ్యోతి యర్రాజి, కుంజా రజితతో కూడిన భారత మహిళల రిలే జట్టు స్వర్ణం కైవసం చేసుకుంది. లాంట్ జంప్ లో అన్సీ సోజన్ రజతం నెగ్గగా, శైలిసింగ్ కాంస్య పతకం సాధించింది. భారత పురుషుల రిలే టీమ్ రజతం నెగ్గింది.విశాఖకి చెందిన భారత క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో సత్తా చాటుతూ వరుసగా రెండో స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ లో జ్యోతి యర్రాజీ బంగారం ఒడిసిపట్టింది. కేవలం 12.96 సెకన్లలో ముగించి రికార్డ్ టైమింగ్ తో స్వర్ణం కొల్లగొట్టింది. 2022లో చైనాకు చెందిన సున్ యువీ, 1998లో కజకిస్తాన్‌కు చెందిన ఓల్గా షిషిజినాల పేరిట ఉన్న 13.04 సెకన్ల ఛాంపియన్‌షిప్ రికార్డును జ్యోతి యర్రాజీ బద్దలుకొట్టింది. కాగా, 2023లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో జ్యోతి యర్రాజి స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ ను కేవలం 13.09 సెకన్లలో పూర్తి చేసింది. ఈ విభాగంలో 2 లేక అంతకంటే ఎక్కువసార్లు స్వర్ణం సాధించిన అయిదో మహిళా అథ్లెట్‌గా నిలిచింది. పథకం గురించి, స్వర్ణం గురించి ఆలోచిస్తే కంగారు మొదలవుతుంది. అందుకే బెస్ట్ టైమింగ్ తో లక్ష్యాన్ని పూర్తిచేయడంపై ఫోకస్ చేయడంతో ఇది సాధ్యమైందని స్వర్ణం నెగ్గిన తరువాత జ్యోతి అన్నారు.

# క్వాలిఫయర్-2కు ముంబై

## రోహిత్ హాఫ్ సెంచరీ

## పోరాడిన సాయి సుదర్శన్

## గుజరాత్ ఇంటికి




ముల్లన్‌పూర్: ఆల్‌రౌండ్‌షోతో చెలరేగిన ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2కి అర్హత సాధించింది. బ్యాటర్లు కలిసికట్టుగా కదం తొక్కడంతో పాటు బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బతీశారు. దీంతో శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో గెలిచింది. తద్వారా ఆదివారం పంజాబ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇందులో గెలిచిన జట్టు బెంగళూరుతో ఫైనల్లో తలపడుతుంది. ఇక భారీ ఛేదనలో సాయి సుదర్శన్ (49 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 80) అద్భుతంగా పోరాడినా అతడికి పెద్దగా సహకారం అందలేదు. లీగ్ ఆరంభం నుంచి దాదాపు టేబుల్ టాపర్‌గానే కొనసాగిన టైటాన్స్ చివరకు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. ముందుగా ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. రోహిత్ (50 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 81), బెయిర్‌స్టో (22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 47), సూర్యకుమార్ (20 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 33) వేగంగా ఆడారు. ప్రసిద్ధ్, సాయి కిశోర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు చేసి ఓడింది. సుందర్ (48), రూథర్‌ఫోర్డ్ (24) ఓ మాదిరిగా ఆడారు. బౌల్ట్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రోహిత్ నిలిచాడు.

**చివర్లో తడబాటు:**

భారీ ఛేదనలో గుజరాత్‌కు తొలి ఓవర్‌లోనే గట్టి ఝలక్ తగిలింది. కెప్టెన్ గిల్ (1)ను పేసర్ బౌల్ట్ ఎల్బీగా వెనక్కి పంపాడు. కానీ మరో ఓపెనర్ సాయి సుదర్శన్ మాత్రం తన పోరాటాన్ని కొనసాగించాడు. కానీ విజయం ఖాయమనుకున్న దశలో కీలక వికెట్లు తీసిన ముంబై బౌలర్లు మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పేశారు. ఆరంభంలో సాయి, వన్‌డౌన్ బ్యాటర్ కుశాల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అలాగే పవర్‌ప్లేలో జట్టు 66/1 స్కోరు చేసింది. ఆ వెంటనే స్పిన్నర్ శాంట్నర్ ఓవర్‌లో కుశాల్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అయితే సాయి మాత్రం ఎదురుదాడి ఆపలేదు. ఈ దశలో మ్యాచ్ గుజరాత్ వైపే కనిపించింది. కానీ బుమ్రా 14వ ఓవర్‌లో సూపర్ యార్కర్‌తో సుందర్‌ను బౌల్డ్ చేయడంతో సీన్ మారిపోయింది. అప్పటికి మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. ఆ తర్వాత పేసర్ గ్లీసన్ టైటాన్స్‌కు గట్టి షాక్ ఇస్తూ సుదర్శన్‌ను బౌల్డ్ చేయడంతో టైటాన్స్ చేసేదేమీ లేకపోయింది. దీనికి తోడు బుమ్రా 18వ ఓవర్‌లో 9 పరుగులే ఇవ్వడంతో సమీకరణం మరింత క్లిష్టంగా మారింది. రూథర్‌ఫోర్డ్ (24)ను బౌల్ట్ అవుట్ చేయడంతో చివ రి ఆరు బంతుల్లో టైటాన్స్‌కు 24 పరుగులు అవసరమయ్యాయి. కానీ మూడు పరుగులే రావడంతో ముంబై సంబరాల్లో మునిగింది.

**కలిసికట్టుగా..:**

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ ఆటతీరుతో హోరెత్తించింది. క్రీజులోకి దిగిన ప్రతీ బ్యాటర్ గుజరాత్ బౌలర్లపై ఆధిపత్యం చూపాడు. దీనికి తోడు వారి ఫీల్డింగ్ వైఫల్యం కూడా కలిసివచ్చింది. రికెల్టన్ స్థానంలో బరిలోకి దిగిన ఓపెనర్ బెయిర్‌స్టో తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. మరో ఓపెనర్ రోహిత్ నిలకడగా కొనసాగాడు. చివర్లో హార్దిక్ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో భారీ స్కోరు సాధ్యమైంది. వాస్తవానికి రోహిత్ మూడు పరుగుల వద్ద ఉన్నప్పుడు కొట్జీ సులువైన క్యాచ్‌ను వదిలేశాడు. అలాగే 12 పరుగుల వద్ద కీపర్ కుశాల్ కూడా అందుకోలేకపోయాడు. అటు బెయిర్‌స్టో నాలుగో ఓవర్‌లో 6,4,6,6,4తో 26 పరుగులు రాబట్టాడు. ఇక ఆరో ఓవర్‌లో రోహిత్ 6,4,4తో పవర్‌ప్లేలో జట్టు 79 పరుగులు సాధించింది. బెయిర్‌స్టో జోరుకు ఎనిమిదో ఓవర్‌లో స్పిన్నర్ సాయికిశోర్ బ్రేక్ వేశాడు. సుదర్శన్ డైవ్ చేస్తూ క్యాచ్ అందుకోవాలనుకున్నా ఆ బంతి లక్కీగా పక్కనే ఉన్న కొట్జీ చేతుల్లో పడింది. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత స్పిన్నర్లు రషీద్, సాయి ఓవర్లలో రోహిత్ బౌండరీలతో ధాటిని కొనసాగించగా.. సూర్య సైతం కొట్జీ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. అదే ఓవర్‌లో సూర్య క్యాచ్‌ను కీపర్ కుశాల్ వదిలేశాడు. కానీ 13వ ఓవర్‌లో స్వీప్ షాట్‌కు వెళ్లి సూర్య అవుటయ్యాడు. అప్పటికే రెండో వికెట్‌కు 59 పరుగులు జత చేరాయి. అనంతరం డెత్ ఓవర్లలో వరుసగా రోహిత్, తిలక్ (25), నమన్ (9) వికెట్లను కోల్పోయినా.. చివరి ఓవర్‌లో కెప్టెన్ హార్దిక్ (22 నాటౌట్) మూడు సిక్సర్లతో 22 పరుగులు రాబట్టి స్కోరును 220ం దాటించాడు.

**స్కోరుబోర్డు**

ముంబై: రోహిత్ (సి) రషీద్ (బి) ప్రసిద్ధ్ 81, బెయిర్‌స్టో (సి) కొట్జీ (బి) సాయి కిశోర్ 47, సూర్యకుమార్ (సి) వాషింగ్టన్ (బి) సాయి కిశోర్ 33, తిలక్ (సి) మెండిస్ (బి) సిరాజ్ 25, హార్దిక్ (నాటౌట్) 22, నమన్ ధిర్ (సి) రషీద్ (బి) ప్రసిద్ధ్ 9, శాంట్నర్ (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 20 ఓవర్లలో 228/5బీ వికెట్ల పతనం: 1-84, 2-143, 3-186, 4-194, 5-206బీ బౌలింగ్: సిరాజ్ 4-0-37-1, ప్రసిద్ధ్ 4-0-53-2, సాయి కిశోర్ 4-0-42-2, రషీద్ 4-0-31-0, కొట్జీ 3-0-51-0, వాషింగ్టన్ 1-0-7-0.

గుజరాత్: సాయి సుదర్శన్ (బి) గ్లీసన్ 80, గిల్ (ఎల్బీ) బౌల్ట్ 1, మెండిస్ (హిట్ వికెట్) (బి) శాంట్నర్ 20, వాషింగ్టన్ (బి) బుమ్రా 48, రూథర్‌ఫర్డ్ (సి) తిలక్ (బి) బౌల్ట్ 24, తెవాటియా (నాటౌట్) 16, షారుక్ (సి) సూర్య (బి) అశ్వనీ కుమార్ 13, రషీద్ (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 20 ఓవర్లలో 208/6బీ వికెట్ల పతనం: 1-3, 2-67, 3-151, 4-170, 5-193, 6-208బీ బౌలింగ్: బౌల్ట్ 4-0-56-2, బుమ్రా 4-0-27-1, గ్లీసన్ 3.3-0-39-1, హార్దిక్ 3-0-37-0, శాంట్నర్ 1-0-10-1, నమన్ ధిర్ 1-0-9-0, అశ్వనీ కుమార్ 3.3-0-28-1.

# సీఎస్‌కే వదిలేసే ఆటగాళ్ల జాబితా సిద్ధం




ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తీవ్రంగా నిరాశపరిచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్‌కే లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టింది. భారీ విజయంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన సీఎస్‌కే ఆ తర్వాత వరుస పరాజయాలతో చతికిల పడింది. 14 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరకపోవడం ఇదే తొలిసారి. బ్యాటింగ్ వైఫల్యంతో పాటు గాయాల బెడద ఆ జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా రవిచంద్రన్ అశ్విన్, రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్‌తో పాటు ధోనీ వైఫల్యం సీఎస్‌కే కొంపముంచింది. కెప్టెన్ రజత్ పటీదార్ గాయంతో టోర్నీకి దూరమవ్వడం కూడా సీఎస్‌కేకు నష్టం చేసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో సీఎస్‌కే జట్టులో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా నలుగురి ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది. ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే అతను కూడా జట్టుకు దూరం కానున్నాడు. రిటైర్మెంట్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, మరో ఐదు నెలల తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని ధోనీ చెప్పాడు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాహుల్ త్రిపాఠిని సీఎస్‌కే రూ. 3.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. మిడిలార్డర్‌లో కీలకమవుతాడని సీఎస్‌కే భావించగా.. అతను 5 మ్యాచ్‌ల్లో 11 సగటుతో 55 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటు కూడా కోల్పోయాడు. సీఎస్‌కే విడుదల చేసే ఆటగాళ్ల జాబితాలో రాహుల్ త్రిపాఠి తొలి స్థానంలో ఉంటాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో దీపక్ హుడాను సీఎస్‌కే రూ. 1.70 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ అతను 7 మ్యాచ్‌ల్లో 6.20 సగటుతో 31 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. వరుసగా అవకాశాలు ఇచ్చినా.. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. లోకల్ ప్లేయర్, పేస్ ఆల్‌రౌండర్ అని రూ. 1.25 కోట్లకు కొనుగోలు చేసిన విజయ్ శంకర్ కూడా జట్టుకు భారంగా మారాడు. 6 మ్యాచ్‌ల్లో 118 పరుగులే చేశాడు. జిడ్డు బ్యాటింగ్‌తో అభిమానులను విసిగించాడు. ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. విజయ్ శంకర్‌కు కూడా సీఎస్‌కే ఉద్వాసన పలకనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన రవిచంద్రన్ అశ్విన్ కూడా చేతులెత్తేసాడు. సుదీర్ఘం కాలం తర్వాత సీఎస్‌కేలోకి రీఎంట్రీ ఇచ్చిన అశ్విన్.. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాడని అంతా భావించారు. కానీ అతను 9 మ్యాచ్‌ల్లో 9.13 ఎకానమీతో 7 వికెట్లు మాత్రమే తీసాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్‌ను కూడా సీఎస్‌కే వదిలేసే అవకాశాలు ఉన్నాయి.అనామక ప్లేయర్‌గా ఈ సీజన్ ఆడిన ధోనీ.. రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడంతో జట్టును నడిపించాడు. 14 మ్యాచ్‌ల్లో 24.50 సగటుతో 196 పరుగులు చేశాడు. అయితే అతని జిడ్డు బ్యాటింగ్ కొన్ని మ్యాచ్‌ల్లో సీఎస్‌కే విజయవకాశాలు దెబ్బతీసింది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
31 మే 2025








## శ్రీలీల బౌన్స్ బ్యాక్ అవుతుందా..?

ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతార సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి.

## తెలుగమ్మాయి టాలెంట్ ను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం

ఆరడుగుల అందగత్తె ఫరియా అబ్దుల్లా టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అందం, నటనతో పాటూ అమ్మడికి అన్ని విషయాల్లోనూ టాలెంట్ ఉంది. తాజాగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో ఫరియా స్పెషల్ జ్యూరీలో అవార్డు దక్కించుకుంది. ఈ విషయాన్ని జ్యూరీ వెల్లడించగానే ఫరియా ఎంతో ఎమోషనల్ అవుతూ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకుంది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర చలనచిత్ర అవార్డుల విజేతలను అనౌన్స్ చేసింది. ప్రముఖ విప్లవ గాయకుడు గద్దర్ జ్ఞాపకార్థంగా తెలంగాణ ప్రభుత్వం అతని పేరుని ఈ అవార్డులకు పెట్టింది. సినీ ఇండస్ట్రీలోని కొత్త టాలెంట్ ను గౌరవించడమే లక్ష్యంగా ఈ అవార్డుల వేడుక జూన్ 14న హైదరాబాద్ లో ఎంతో ఘనంగా సెలబ్రిటీల మధ్య జరగనుంది. అయితే అవార్డు విజేతల్లో మత్తు వదలరా2 లో ఫరియా పాడిన నక్కో మామా అనే ర్యాప్ సాంగ్ కు అవార్డు దక్కింది. మత్తు వదలరా2 సర్‌ప్రైజింగ్ బ్లాక్ బస్టర్ గా నిలవగా, ఆమె పాడిన ఈ ర్యాప్ సాంగ్ ఓ స్పెషల్ సాంగ్ గా మారింది. ఈ విషయంలో ఫరియా తన సంతోషాన్ని షేర్ చేసుకుంటూ ఈ అవార్డు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డు ఇచ్చినందుకు గద్దర్ అవార్డుల జ్యూరీకి ధన్యవాదాలని, దీనికి కారణమైన మత్తువదలరా2 టీమ్ కు డైరెక్టర్ రితేష్ రాణాకు, మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవకు థ్యాంక్స్ చెప్పింది. ఈ అవార్డు వచ్చాక అందరి దృష్టి ఫరియాపై ఉన్నప్పటికీ ఆమె మాత్రం చాలా వినమ్రంగా ఉంటూనే కేవలం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా తన ఆనందాన్ని షేర్ చేసుకుంది. ఈ నోట్ లో తనతో పాటూ అవార్డులు వచ్చిన మిగిలిన విజేతలకు కూడా ఆమె కంగ్రాట్యులేషన్స్ చెప్పగా, ఇలాంటి అవార్డులు ఆర్టిస్టుల నుంచి ఇంకా బెస్ట్ వర్క్ ను బయటకు తీసుకొస్తాయని చెప్పింది.

# గత చిత్రలకూ గద్దర్ అవార్డులు

## 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.

2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటి రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి.

2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటో

మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో




ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో

ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్

ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి.

ఆరు ప్రత్యేక అవార్డులివే..

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్



## బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

### అదృష్టగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
31 మే 2025


# ఎస్సీ మాదిగలకు కాంగ్రెస్ మండల అధ్యక్షత పదవి ఇవ్వాలి

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను, ఎస్సీలకు మాత్రమే కేటాయించాలి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కల్పించాలని, ఎస్సీ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎస్సీ మాదిగలకు కేటాయించలేదని, జనరల్ స్థానంలో రెడ్డిలు, ఆ తర్వాత బీసీలు, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేశారు కానీ, ఎస్సి సామాజిక వర్గానికి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో, ఎస్సీ మాదిగలకు కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవిని కచ్చితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే దామరచర్ల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ మాదిగలను సమీకరించి, ముకుమ్మడిగా రాజీనామా చేయడానికి కూడా సిద్ధం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ సంఘాల నాయకులు కొమ్ము దాసు, ఆకారపు గోపాల్, సందాల సదానందం, అల్లంపల్లి నాగేశ్వరావు, అలంపల్లి నగేష్, ఆలంపల్లి వసంత కుమార్, మహంకాళి రాజేష్, సందాల శ%శీ%బయ్య, కోట ఈశ్వర్, పరంగి సైదులు, పోలేపల్లి ఉదయ్ కుమార్, వట్టేపు ప్రేమ్ కుమార్, కొత్తపల్లి శ్రీను, పోకల రవికుమార్, కొమ్ము రాజేష్, గద్దల కాశయ్య, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు-తహసీల్దార్ కృష్ణ చైతన్య



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి ) :** వయోవృద్ధులను వేధిస్తే ఆర్డీవో జీవాకర్ రెడ్డి ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ కార్యవర్గ ప్రతినిధులు నూతనంగా కోరుట్ల మండల తహశీల్దార్ గా పదవీభాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్యను కలిసి సన్మానించారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ 'పిలుపు' పుస్తకంను తహశీల్దార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ సమస్యలను జిల్లా కలెక్టర్,ఆర్డీవో ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, వారి కార్యవర్గమును తహశీల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, గౌరవ సలహాదారు వెంకటేశ్వరరావు, పిసరీ అశోక్ , డివిజన్ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల అండగా రేవంత్ రెడ్డి సర్కార్..!

## ఖతార్‌లో లేబర్ క్యాంప్‌లను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి దోహా, ఖతార్ వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అక్కడ గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఖతార్‌లోని లేబర్ క్యాంప్‌లను సందర్శించి కార్మికులతో మాట్లాడి వారి జీవన పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. నేనే ఒక గల్ఫ్ కార్మికుడి బిడ్డల మధ్య పుట్టినవాణ్ని. అలాంటి స్థితి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగాను. అందుకే మీరు ఎదుర్కొంటున్న సమస్యలు నాకు బాగా తెలుసు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి గల్ఫ్ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవాసి ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రవేశానికి ప్రాధాన్యత, గల్ఫ్ అడ్వైజరీ కమిటీ వంటి కార్యక్రమాలు కార్మికుల భవితవ్యాన్ని మారుస్తున్నాయి," అని వివరించారు. కార్మికుల వద్ద నుంచి వచ్చిన సూచనలను సీఎం దృష్టికి తీసుకెళ్లి, త్వరలో ఏర్పాటు కాబోయే గల్ఫ్ వెల్ఫేర్ కమిటీ సమావేశంలో చర్చించి, వాటిని ప్రభుత్వ హయంలో అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. "గల్ఫ్ ప్రాంతాల్లో ఇళ్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాం," అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్, గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ల రవి గౌడ్, టీపీసీసీ ఖతార్ కన్వీనర్ నిజామొద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపెల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్, సౌదీ అరేబియా నుంచి తేలు నరేష్, భూమేష్, నాగేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. గల్ఫ్ కార్మికులు ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. లేబర్ క్యాంప్‌లలో కార్మికులతో కలసి మమేకమై మాట్లాడిన ఆయన, వారికి ఆత్మస్థైర్యం, మనోబలాన్ని అందించారు.

# కోదండ రాముని సన్నిధిలో యోగా సందేశం

## యోగాతో ఆరోగ్యం సాధ్యం - కడప ఆర్డీవో జాన్ ఇర్విన్



**నేటి సాక్షి ప్రతినిధి, ఒంటిమిట్ట, మే 30 :** ప్రజల్లో ఆరోగ్య పట్ల అవగాహన పెంచుతూ, సంపూర్ణ శారీరక–మానసిక శ్రేయస్సును లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కడప ఆర్డీవో జాన్ నిర్విన్ తెలియజేశారు ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయ పార్కులో శుక్రవారం ఉదయం యోగా శిబిరం నిర్వహించ డం జరిగింది ఈ కార్యక్రమానికి కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, ఎంపీడీవో గౌస్ బాషా, ఎంఆర్ఓ రమణమ్మ, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం మండల శాఖ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్యక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్లు ప్రాథమిక యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం నిర్వహించి వాటి లాభాలను వివరించారు. "రోజుకు కేవలం 30 నిమిషాలు యోగా చేస్తే శారీరక ధృఢత్వం, మానసిక శాంతి సిద్ధిస్తాయని . ఒత్తిడిని తుడిచిపెట్టే ఉత్తమ మార్గం యోగ అన్నారు ఈ సందర్భంగా అడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ఆరోగ్య జీవనశైలి ప్రతివారికి చేరేలా పనిచేస్తోంది. దేవాలయ వేదికలు ఈ కార్యక్రమాలకు బాగా సరిపోతున్నాయన్నారు. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి మరో యోగా శిబిరం నిర్వహించే దిశగా ప్రయత్నిస్తున్నాం. అన్నారు ప్రజల సహకారం యథావిధిగా కొనసాగితే, దీన్ని పండుగలా నిర్వహించేందుకు సిద్ధం అవుతామని తెలిపారు. జడ్పీ సీఈవో ఓబులమ్మ వ్యాఖ్యానిస్తూ "ఇది కేవలం శారీరక సాధన మాత్రమే కాదు, జీవన విలువల వైపు తీసుకెళ్ళే ఆధ్యాత్మిక మార్గం కూడా" అని చెప్పారు. డిపిఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ "ఇలాంటివి ప్రతి మండలంలో, ప్రతి స్కూల్ స్థాయిలోనూ నిర్వహిస్తే యువతలో ఆరోగ్య చైతన్యం పెరుగుతుంది" అని అన్నారు. ప్రజల నుంచి హర్షాతిరేకం వైద్య సిబ్బంది ఆరోగ్యంపై సూచనలు ఇచ్చారు. వాలంటీర్లు మరియు స్థానిక యువత పెద్ద ఎత్తున సహకరించారు. ప్రజలు ఈ తరహా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. దేవస్థానం వాతావరణంలో ఇలాంటి యోగా శిబిరాలు ఆధ్యాత్మికతతో కూడిన ఆరోగ్య సాధనలకు మార్గం చూపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు

**నేటి సాక్షి, బెజ్జంకి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ప్రస్తుతం వివాదాస్పదంగా మారుతుంది. ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి, కొన్ని గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక అన్యాయంగా జరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు పేర్కొన్న వివరాల ప్రకారం ఇప్పటికే స్వంత ఇళ్లున్నవారికి తిరిగి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుండగా, అసలు నివాస స్థలమూ లేని నిరుపేదలు లబ్ధి పొందలేక నిరుత్సాహానికి లోనవుతున్నారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేదని, సామాజిక పరిస్థితే కాకుండా వ్యక్తిగత పరిచయాలు, ఒత్తిళ్లతో అధికారులు మునిగి పోయారని వారు ఆరోపించారు. గ్రామానికి చెందిన దేవనబోయిన సంపత్ కుమార్, మరియు కొంతమంది తాము అన్ని అర్హతలున్నప్పటికీ ఎంపిక చేయబడలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ అంశాన్ని పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గ్రామస్థులు మాట్లాడుతూ, "ఇళ్లున్నవారికి మరో ఇల్లు ఇవ్వడం ఎందుకు? ఇల్లు లేని మనలాంటి వారిని ఎందుకు వదిలేస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఎంపికలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా, పారదర్శకంగా జరగాలనే డిమాండ్ మండల వ్యాప్తంగా గట్టిగా వినిపిస్తోంది.

# విద్యుత్ షాక్‌తో మూడు గేదెలు మృతి

## రైతుకు రూ.3.5 లక్షల ఆర్థిక నష్టం



**నేటి సాక్షి, నారాయణపేట,మే 30 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని మరికల్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మరికల్ గ్రామానికి చెందిన మంతన్ గౌడ్ భాస్కర్ రెడ్డి అనే రైతుకు చెందిన మూడు గేదెలు శుక్రవారం మధ్యాహ్నం 12:30 నుండి 1:00 గంటల మధ్యలో, కర్రెమ్మ గుడి పొలంలో ప్రీ–ప్రైమరీ గవర్నమెంట్ స్కూల్ పక్కన హరిజన వాడ సమీపంలో గడ్డి మేస్తుండగా భూమికి పడిన విద్యుత్ వైరు తగలడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ సంఘటనతో రైతుకు సుమారు రూ. 3,50,000/– నష్టం వాటిల్లింది. మృతగాథ పశువులు ఆరోగ్యంగా ఉండి, ఉత్పాదక దశలో ఉన్నవిగా తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన విద్యుత్ వైర్లను సంబంధిత శాఖ నిర్లక్ష్యంగా నిర్వహించకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఘటనపై పశువుల వైద్యాధికారి పరిశీలించి, పశువులు కరెంట్ షాక్ వల్లే మృతి చెందినట్లు నివేదిక ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయబడినది. బాధిత రైతు తహసీల్దార్ కార్యాలయానికి పంచనామ నిర్వహించి నష్టపరిహారం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. "ఈ సంఘటన మాదిరిగానే మరెవరైనా రైతులు ఇలాగే నష్టపోవద్దు. విద్యుత్ శాఖ మరియు సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని బాధితుడు పేర్కొన్నాడు.

# ఉత్తర ప్రదేశ్ మంత్రికి ఘన స్వాగతం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుమల తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి సంజయ్ సింగ్ గంగ్వార్ కు ఘన స్వాగతం లభించింది. రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ఆయనకు జయరాం ఇండస్ట్రీస్ అధినేత శాఖమూరి సతీష్ బాబు, పిఆర్వో కేపీ ప్రసాద్ లు ఎయిర్పోర్టు వద్ద స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమల శ్రీవారి దర్శనానంతరం తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి, తీర్థ ప్రసాదాలను అందజేసారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసిన..




**నేటి సాక్షి మే 30 :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కడప విమానాశ్రయం నందు శుక్రవారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిసిన సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ నేతలు వారు మాట్లాడుతూ కడప జిల్లాలో మహానాడు గత మూడు రోజులుగా కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం ఎంతో ఘనంగా ముగిసింది అని మహానాడు చివరి రోజున భారీ బహిరంగ సభ కు ఊహించనంత విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు బహిరంగ సభలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జవహర్ భాష, సర్పంచి ప్రతినిధి, తుర్రా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుత్త బాబు, శీను, విజయ్, రమణ, తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ

**నేటి సాక్షి సిద్ధవటం మే 30 :** మండల కేంద్రమైన సిద్ధవటం లో పశువైద్యశాలను శుక్రవారం కడప జిల్లా పశు వైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ వెంకట రమణయ్య ఆకస్మిక తనిఖీ చేపట్టి రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువుల భీమా చేయించు కునేల అవగాహన కల్పించాలని పశువు చనిపోతే పాడి రైతుకు రూ, 30, వేల వరకు బీమా వర్తింపజేస్తుందని, వివరించాలన్నారు వర్షాల కారణంగా, పశువులకు, దూడలకు, గొంతువాపు వ్యాధి, గొర్రెలకు, చిటుకు రోగం పై రైతులు ముందు జాగ్రత్త పోయించి పశువైద్యశాల డాక్టర్ నిత్య సూచనలు పాటించే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో వెటర్ని అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# శెట్టిపల్లి భూముల సమస్య త్వరలోనే పరిష్కరిస్తాం

## భూములు పరిశీలించిన తుడా చైర్మన్, ఉపాధ్యక్షులు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** శెట్టిపల్లి. భూముల సమస్యలను త్వరలోనే పరిశీలిస్తామని తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శెట్టిపల్లి భూములను చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తుడా, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూముల పరిష్కారానికి అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత 10 సంవత్సరాలుగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతులకు , సైట్లు కొనుగోలు చేసిన వారికి ఎక్కడ ఇవ్వాలనే విషయాలపై చర్చిస్తున్నామని అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే సర్దుకుని ముందుకు వెళ్లేందుకు సహకరించాలని అన్నారు. వేల కుటుంబాలు ఆధారపడి ఉన్న శెట్టిపల్లి భూములను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం తరపున ఈ భూములను అభివృద్ధి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో త్వరగా రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించి, మహా నగరంగా తీర్చిదిద్దనున్నామని అన్నారు.



తుడా తరపున ఇంత త్వరగా అభివృద్ధి చేశారా అనేలా చేస్తామని అన్నారు. ఈ పరిశీలనలో తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, తహసీల్దార్ భాగ్యలక్ష్మి , ఉద్యానవన శాఖాధికారి మాలతి, సర్వేయర్లు దేవానంద్, కోటేశ్వర రావు, పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదవారి కల



**నేటిసాక్షి :**మేడిపల్లి మండలం కాసారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంచి రోజు చూసుకొని ఇంటికి ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ పేదవారికల కాంగ్రెస్ పార్టీ రూపంలో మా సొంత ఇంటి కల నెరవేరుతుందని ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల ఉంటుందని సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశెట్టి గంగాధర్. గ్రామ కార్యదర్శి వాజీద్. హౌసింగ్ ఏఈ దిలీప్.ఉప అధ్యక్షులు బర్ల గంగాధర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదరి రాజన్న. పనుగంటి రాజేష్. బడుగు పోచయ్య. విలయతబాద్ లింబాద్రి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపనలు



**నేటి సాక్షి: జిన్నారం :** జిన్నారం మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 136 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరీ కాగా ఆయా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేపట్టారు. మండల కేంద్రమైన జిన్నారంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ అరుణ, హౌసింగ్ ఏఈ సజల, జిన్నారం గ్రామ సెక్రెటరీ మాణిక్యం లు గృహ నిర్మాణాలకు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. నిర్మాణం చేపట్టాల్సిన విషయాలను లబ్ధిదారులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం నాయకులు కొరబోయిన నరేష్, కోటేష్ గౌడ్, ఎలగండ్ల నరేందర్, మ్యాదరి శంకరయ్య, డీజే రాము, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని, ఐ ఎన్ టు యు సి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏరియాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఐటీ అభివృద్ధికి శ్రీధర్ బాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. సమర్ధవంతమైన నాయకత్వంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మీరు, భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుంటున్నాను అంతేగాక, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ యూనియన్ ప్రతినిధులు, సీనియర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామంలో అధ్వానమైన రోడ్లు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటి దొడ్డి మండలం లోని కొండాపురం గ్రామంలో రోడ్డు చాలా దారుణంగా మారిందని చెప్పవచ్చు. ఎందుకంటే వర్షం పడినప్పుడల్లా రోడ్డు పై నీరు పారి చిత్తడినేలగా మారుతుంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోడ్డు పై బురద బురదగా మారడంతో పాటు నీరు నిల్వ ఉండటం జరుగుతుంది. దీంతో వాహనదారులు కోన్ని సార్లు కిందపడటం జరుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. కొండాపురం మీద నుంచి పాగుంట వెంకటాపురం లో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి ప్రతి శనివారం ప్రతినెల అమావాస్య గద్వాల జిల్లా నుంచి చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి ఇరికిచేడు కర్ణాటక సరిహద్దుల వరకు ముఖ్యమైన రూట్ కావడంతో చాలా మంది ప్రయాణికులు, వాహనాలు ఈ రహదారి గుండా వేళ్తు ఉంటాయి. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

# చందుర్తిలో బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

- కాషాయ జెండా ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి..
- పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చిన్నమనేని వికాస్ రావు..





**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీ తో బస్సు స్టాండ్ దగ్గర గల బీజేపీ జెండాను జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఎగరవేశారు. అనంతరం వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించారు. మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ జ్యోతి వెలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, కిషన్ మోర్చా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రాకేష్, కథలాపూర్ మండలాధ్యక్షుడు మారుత, రుద్రంగి మండల అధ్యక్షుడు వేణుగోపాల్, వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మరియు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి ,మర్రి మల్లెశం, తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, మట్కామ్ మల్లేశం, పత్తిపాక శ్రీనివాస్, లోకాజి సతీష్, చింతకుంటా గంగాధర్, పేరుక గంగరాజు, తోట శంకర్, చింతకుంటా సాగర్, కూసుంబ లింగారావ్, పడమటి మల్లేశం, కొక్కుల నరేష్, దివ్య సాగర్, పాటి సుధాకర్, బోరుగాయ తిరుపతి. వెంకట్ రెడ్డి బాపు రెడ్డి. ఏంజాల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కొండాపూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ మే 30 :** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం కొండాపూర్ గ్రామం లో నిర్వహించడం జరింగింది. శేషు, (అసిస్టెంట్ ప్రొఫెసర్) కార్యక్రమాన్ని ఉద్దేషించి మాట్లాడుతూ రైతులకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి మరియు చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మమొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగ వాడ కూడదని సూచించడం జరిగింది. వరి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జనుము, జిలిగ వంటి పచ్చి రొట్ట పంటలు సాగు చేసి భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది. ఆరుతడి పంటలు అయిన మొక్కజొన్న, కంది పంటలు సాగు చేయాలని, అలాగే పంటమార్పిడి చేసి అధిక దిగుబడులు పొందాలనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని అంశాల మీద అవగాహన కల్పించారు. యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల మాట్లాడుతూ arganisation గురించి రైతులకు వివరించారు. DR. సైద నాయక్, (ప్రొపేషర్) యూరియా వాడకం తగ్గించడం లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని . రైతూల కు వివరించడం జరిగింది హాజరైన రైతులచే పి జె పి ఏ యు pjtau యూట్యూబ్ ఛానల్ సబ్స్క్రిప్షన్ చేయించడం జరిగింది. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచన మేరకే పురుగు, తెగుళ్ళు మందులను వాడాలని తోటి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు వి. మంజుల రైతులు పాల్గొన్నారు.

# నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు

## జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల క్రైం ( సల్ల మహేష్ ) :** ఒక మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్షతోపాటు రూ. 2000 జరిమానను కూడా విధించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగలాపూర్ గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని మహిళ యొక్క మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదటగా గుర్తుతెలియని మహిళా అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన స్థలం లో దొరికిన ఆధారాలు ఒక పర్స్.. అందులొ గల పాన్ బ్రోచర్ యొక్క అడ్రస్ ద్వారా దర్యాప్తు ప్రారంభించగా సదరు మహిళ హైదరాబాద్ కు చెందిన మంద స్వప్న (29 )సంవత్సరాలు కూలి పనులు చేస్తు జీవిస్తుండేది. తన భర్త 14 సం, క్రితం తనని విడిచి పెట్టి పొయినాడు. తేది-19-10-2018 న రాత్రి సమయం లో మంద స్వప్న జగిత్యాల దగ్గర గల లక్ష్మిపూర్ గ్రామానికి తను ప్రేమించిన వ్యక్తి అయిన నక్క వంశీ పెళ్లి చేసుకుందాం రమ్మని అంటున్నాడు అని కాలనీ వాళ్ళకు చెప్పి వెళ్ళడం జరిగింది. ఆమె ఇంటి న%శీ%డి వెళ్ళేటపుడు నీలి మరియు గోధుమ రంగు టాపు మరియు నీలి రంగు ప్యాంటు, నీలి రంగు మరియు గోదుమ రంగు గల దానిపై పూలు కలిగిన చున్ని వెసుకుని వెళ్ళినది. ఆమె లక్ష్మీ పూర్ వెళ్ళడానికి డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్న వెండి వస్తువుని పాన్ బ్రోకెర్ వద్ద తాకట్టు పెట్టి వచ్చిన రూపాయలతో వెళ్లిపొయినదని కాలనీ కాలనీ వాళ్లు చెప్పిన ఆధారాలతో నిందితుడు నక్క వంశీని వయస్సు 24 సంవత్సరాలు లక్ష్మీపూర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లి కార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడు నక్క వంశీ (24) కి జీవిత ఖైదుతో పాటు 2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్షలు పడటానిక కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మలికార్జున్ అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున ఇట్టి నేరపరిశోధన అధికరులైన ధర్మపురి సి.ఐ లు లక్ష్మీ బాబు,కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి.శ్రీకాంత్, %వీ%.కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు.

# షీ-టీం-భరోసా టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన



**నేటి సాక్షి - జగిత్యాల క్రైం ( సల్ల మహేష్ ) :** జగిత్యాల జిల్లా షీ-టీం.. భరోసా టీం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల రక్షణ,వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం, భరోసా సెంటర్ పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా భరోసా కేంద్రం, షీ టీం వారు పిల్లలు, మహిళలు అనుభవించే వేధింపులు, హింసకు చట్ట పరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు. అవసరమైనప్పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలంటూ సూచించారు. నేరుగా సంప్రదించలేను వారు షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. ఉపాధ్యాయులు సమాజాన్ని మలిచే ముఖ్యమైన స్థంభాలని అభివర్ణించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలు, లైంగిక వేధింపుల నివారణ చట్టం (%ూాజూూ ూాష్%), వంటి చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు ఈ యొక్క కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష , సపోర్ట్ పర్సన్స్ సుజాత ,సౌజన్య మహిళా కానిస్టేబుల్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూరాల కుడి కాలువ కు నీటిని విడుదల చేసిన గద్వాల ఎమ్మెల్యే

## కృష్ణమ్మ కు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శుక్రవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువ కు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు నీరు విడుదల చేయడం జరిగినది.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ.**

18 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు రావడంతో నీటిని తొందరగా విడుదల చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కూడా ఏరువాక పూర్ణిమ పండుగ అప్పుడు నీటిని విడుదల చేసేవారు అప్పట్లో పెద్దలు ఏరు ముందా నీరు ముందా అని మాటను ఎక్కువగా చెప్పేవారు. కానీ ఈ సంవత్సరం అధికంగా ముందస్తుగా వర్షపాతం నమోదు కావడంతో జూరాల ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా నీళ్లు విడుదల చేయడం వల్ల రైతుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. గద్వాల నియోజకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు సాగునీరు ను అందించడం జరిగింది. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది వెంటనే వారి ఖాతాలో డబ్బులను కూడా జమ చేయడం జరిగింది. అదేవిధంగా మరొకసారి రైతులు పంట వేసుకోవడానికి సిద్ధమవుతూ ఆ సందర్భంలోనే ముందస్తుగానే వర్షాలు రావడంతో రైతులకు రెండు పంటలకు సరిపడే చివరి ఆయకట్టు వరకు సాగునీరును అందించడానికి విధంగా నీటిని విడుదల చేయడం జరిగింది. దీని ద్వారా రిజర్వాయర్లు కాలువలకు చెరువులకు కు నీటిని అందించడం జరుగుతుంది. ఏ ప్రభుత్వాలు వచ్చిన రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుంది. కావున రైతులు ఇబ్బందిలు అపోహాలు చెందవద్దండి అన్ని విధాలుగా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. గద్వాల జిల్లా రైతాంగం కు లక్ష ఎకరాలు వరకు సాగునీరు రైతులకు పుష్కలంగా అందించడం జరుగుతుంది. రైతులు పంటను పండించుకోవడానికి నీటిని విడుదల చేయడం జరిగింది, కావున రైతులు నీటిని వృధా చేయకుండా క్రమ పద్ధతిలో వాడుకోవాలని సూచించారు. నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా పార్టీ సీనియర్ గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, భగీరథ వంశీ, ఈశ్వర్, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా రోడ్ సైడ్ అంగళ్ళు

- **వార్త కథనంపై స్పందించిన మున్సిపల్ అధికారులు....**
- **రోడ్ సైడ్ షాప్ ఖాళీ చేయాలని ఆదేశించిన అధికారులు...**
- **అధికారుల ఆదేశాలు బేఖాతర్**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గత నెల 29న మంగళ వారం గద్వాల పట్టణంలో కొత్త హౌసింగ్ బోర్డు చౌరస్తా సమీపంలో జరిగినటువంటి ఘోర రోడ్డు ప్రమాదాలు పట్టణంలో మరల పునరావృత్తం కావద్దని రోడ్ పక్కన ఉన్నటువంటి దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వ్రాసిన వార్త కథనంపై మున్సిపల్ అదికారులు స్పందించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండీ రెండవ రైల్వే గేట్, బసవన్న చౌరస్తాకు వెళ్ళే దారిలో రోడ్డుకు పక్కనే నిర్వహించిన ఓ పండ్ల దుకాణం పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని దుకాణం రోడ్డుకు పక్కనే పెట్టినందున రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రెండు రోజులలో షాప్ ను తొలగించాలని దుకాణ యజమానికి ఆదేశించారు. రెండు రోజుల తర్వాత కూడా ఆ వ్యాపారి తొలిగించకపోవడంతో మరుసటి మూడో రోజున మున్సిపల్ సిబ్బంది వెళ్ళి షాప్ ను తొలిగించేందుకు చర్యలు చేపట్టారు. కొంత సమానులను ట్రాక్టర్ లో తరలించి ఈ స్థలం మొత్తం ఖాళీ చేయాలని వ్యాపారిని హెచ్చరించారు. వెంటనే ఆ వ్యాపారి స్థానిక రాజకీయ లీడర్లతో మున్సిపల్ అధికారులకు ఫోన్ చేయించి హుకుం జారి చేయించాడు. రాజకీయ నాయకుల అండదండలతో అదికారుల ఆదేశాలను బేఖాతర్ చేసి అదే స్థలంలో ఎదెక్షగా వ్యాపారం కొనసాగిస్తున్నాడు. రాకపోకలకు అంతరాయంగా వున్న రోడ్ సైడ్ షాప్ లను తొలగించి ప్రజల రాకపోకలకు అనుకూల సౌకర్యాలు కల్పించాల్సిన రాజకీయ నాయకులే పబ్లిక్ స్థలంలో రాకపోకలకు అంతరాయంగా రోడ్డు పక్కనే షాప్ పెట్టిన వ్యాపారికి ఒత్తాసు పలకడం పట్ల ఆ ప్రాంత వాసులు మండిపడుతున్నారు. రోడ్డు పక్కన పండ్ల షాప్ వున్నందున కొనుగోలు దారులు రోడ్డుపై వాహనాలు ఆపి షాప్ దగ్గర గుమ్మి గూడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండీ రెండవ రైల్వే గేట్ కు వెళ్ళే దారి చాల రద్దీగా వుంటుందనీ, రైల్వే గేట్ పడ్డప్పుడు ఒక్కో సారి గేట్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అవుతుందని, అప్పుడు అటుగా ప్రయాణించే బారి వాహనాలకు, ద్వి చక్ర వాహనాలకు, బాటసారులకు తీవ్ర ఇంబందులు కలుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇరుకుగా వున్న రోడ్డులో స్పీడ్ గా వచ్చే వాహనాలు అదుపు తప్పితే ఘోర రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. షాప్ యజమానికి జీవనాధారం కావాలంటే విశాలంగా వున్న రోడ్ సైడ్ స్థలాల్లో వ్యాపారం చేసుకోవాలీ కాని పబ్లిక్ స్థలంను ఆక్రమించి పబ్లిక్ కు అంతరాయం కలిగే విధంగా షాప్ లు నిర్వహిస్తే ఎలా అని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. 30 ఫీట్లుకు పైగా ఉండాల్సిన ప్రధాన దారి 20 ఫీట్లు కూడా లేదని, రోడ్ పక్కన షాప్ పెట్టడంతో రోడ్ చాల ఇరుకుగా వుందని, ఎదురు ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు తీవ్ర ఇంబందులు కలుగుతున్నాయని వ్యక్తం చేస్తున్నారు. ఆ రోడ్డులో అనుకొని ప్రమాదాలు జరగక ముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పండ్ల దుకాణం ను తొలగించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. రాజకీయ నాయకులు సిఫారసులు చేస్తే పబ్లిక్ అవసరానికి అనుకూలంగా వుండాలి కానీ ఒక్కరి కోసం వంద మందికి ఇంబందులు కలిగించేలా ఉండరాదని సూచించారు. ఆ రహదారిలో రేపు జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే షాప్ ను తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ సభలకు తరలిరావాలి

## రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ రజతోత్సవ సభలకు తరలిరావాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సార్ నేతృత్వంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సంస్థగా టీజేఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. గమ్యాన్ని ముద్దాడే వరకు అకుంఠిత దీక్షతో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాకారమైన వేళ ట్రేడ్ యూనియన్ గా టీయూడబ్ల్యూజే (హెచ్-143) రూపాంతరం చెందిందని వివరించారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వివరించారు. ఈనెల 31న హైదరాబాద్ లోని జల విహార్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు జంగా లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోయ సునీల్, పట్టణ మండల అధ్యక్షుడు ధనావత్ రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి నడ్డి శివకృష్ణ, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మంద.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీకొట్టిన కారు

## ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బైకును కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన గూళ్ళ శ్రీకాంత్ 35, అతని భార్య గూళ్ళ కళ్యాణి 28, అతని కొడుకు గూళ్ళ రక్షిత్ 7, వీరు ముగ్గురు కలిసి బైకుపై నవాబుపేట నుండి మధ్యాహ్నం 1 గంటల సమయంలో బయలుదేరి బెజ్జంకి లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి అదే బైకుపై ముగ్గురు కలిసి నవాబుపేటకు వెళుతుండగా అందాద 3:45 గంటల సమయంలో బెజ్జంకి ఎక్స్ రోడ్ దాటిన తర్వాత రాజీవ్ రహదారిపై సిద్దిపేట నుండి కరీంనగర్ వెళ్తున్న కారు వెనుక నుండి బైకును టక్కరి ఇవ్వగా బైకు యొక్క వెనక భాగం కారు బంపర్ లో ఇరుక్కుని 100 మీటర్ల వరకు లాకెల్లగా బైకుపై ముందు కూర్చున్న రక్షిత్ రోడ్డు డివైడర్ పై ఎగిరిపడి తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. గుళ్ళ శ్రీకాంత్ అతని భార్య కళ్యాణి రోడ్డుపై పడిపోగా రోడ్డుపై వెళ్తున్న వారు గమనించి 108 వాహనానికి సమాచారం అందించగా వారిని కరీంనగర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి చిన్నాన్న గుల్ల రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు. మృతి చెందిన బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# రాజీనామా బాటలో కాంగ్రెస్ కార్యకర్తలు

**నేటి సాక్షి, బెజ్జంకి:** తెలంగాణలో రాజకీయ ఉద్రిక్తతలు రోజు రోజుకి పెరిగిపోతున్న నేపథ్యంలో, తాజాగా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి ధ్వని గట్టిగా వినిపిస్తోంది. గ్రామ స్థాయి సమస్యలపై నిరసనగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు క్రియాశీల కార్యకర్తలు రాజీనామా చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. బెజ్జంకి మండలంలో ఓ గ్రామంలో పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ, పార్టీ హైకమాండ్ తమ సమస్యలను పట్టించుకోకపోవడం, మండల స్థాయిలో తగిన ప్రాధాన్యత లేకపోవడం, అభివృద్ధి ప్రణాళికల్లో అధికారం ఉన్న నేతల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఒక కార్యకర్త వ్యాఖ్యానిస్తూ "ఎన్నికల సమయంలో పార్టీ కష్టకాలంలో మేమే పార్టీకి కష్టపడ్డాం. కానీ ఇప్పుడు మమ్మల్ని పట్టించుకునే వారే లేరు. మా త్యాగాలను గుర్తించని పార్టీ వద్ద ఉండడంలో అర్థం లేదు" అని అన్నారు. ఈ నిర్ణయం వల్ల స్థానిక రాజకీయ సమీకరణల్లో మార్పులు రావడం ఖాయంగా కనిపిస్తోంది. అదే సమయంలో పార్టీ అగ్ర నాయకత్వం పరిస్థితిని సమీక్షించి, అసంతృప్తి నివారణకు చర్యలు తీసుకుంటుందా? లేక ఈ రాజీనామాలు పతనానికి బాట వేసేలా మారుతాయా? అన్నది చూడాలి.

# ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ప్రారంభోత్సవం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని జగిత్యాల రోడ్ కృష్ణ మందిర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ రఘు, జగిత్యాల జిల్లా జమాతే ఉల్మ అధ్యక్షుడు ముఫ్తి మజర్ ఖస్మిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐకన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజరోద్దిన్, అక్బర్, అయాన్, అస్లాం, ముక్రం బైగ్, తిప్పిరి గంగాధర్, రియాజ్, అజర్, సుజాయిత్ అలీ,హస్సన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకేన్పూర్ లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 2000 - 2001 ఏడవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం జడ్పిహెచ్ఎస్ స్కూల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వరూప , వినయమని,మ్యాదరి రాజేందర్, ఎస్ రాకేష్ వల్లెం రమేష్ బద్ది భాస్కర్ ఎల్లాల రాజేష్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తహసిల్దారును సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండల నూతన తహసీల్దార్గా పదవి బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ను కాంగ్రెస్ పార్టీ మండల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రావుల సందీప్, ఏఎంసీ డైరెక్టర్లు పులి సంతోష్, మచ్చ కుమార్, శరత్, బీసీ సెల్ అధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జహంగీర్, లింగాల శ్రీనివాస్, ఒంటెల సంపత్ రెడ్డి, రావుల నరసయ్య, ఎలిగే సతీష్, నవీన్, జీల లింగం, ముక్కెర కొమురయ్య, ఇస్కిల్ల ఐలయ్య, బొనగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
11
శనివారం
31 మే 2025

# గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్**




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్ లో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ – 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, గద్వాల్ రూరల్ ఎస్సై కి సూచించారు. శుక్రవారం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక నుండీ కృష్ణ నదికి వరద వస్తున్నందున నది తీర గ్రామ ప్రజలను నదిలోకి వెళ్లకుండా అప్రమత్తం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బీట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూడ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**నేటి సాక్షి -జగిత్యాల :**మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని, ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్,జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్,రవీందర్ రావు,బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్,చింత రోజా, జీవన్,వీర్ల కిషన్ రావు,మాకు రాజలింగం,కొంకటి మహేంద్ర నాథ్, అనంతుల కాంతారావు, మాణిక్యం గంగాధర్, మోహన్ రావు, సత్యనారాయణ, రామకృష్ణ, రమేష్, వేణు, నరేందర్ రావు, రవి, శ్రీనివాస్,అజయ్, రమేష్, రాజేందర్, సంతోష్, పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాట్లు చేయ్యాలి



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :** జిల్లాలో జూన్ 2న నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల దయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికి అందాలని అన్నారు.సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ ఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో సిజిహెచ్ హెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం

**నేటిసాక్షి-హుజురాబాద్:** వరంగల్ సి జి హెచ్ ఎస్ సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం వెల్నెస్ సెంటర్ త్వరలో ప్రారంభం కానున్నది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల దశాబ్దల కల నేర వేరబోతుంది. వెల్నెస్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు తెలిపింది. వరంగల్ లో సి జి హెచ్ ఎస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కావ్య కేంద్ర ఆరోగ్య శాఖకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించింది. వరంగల్ తో సహ దేశవ్యాప్తంగా 22 కొత్త సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్లు ప్రారంభించేందుకు ఆరోగ్య మంత్రి శాఖ ఆమోదం తెలిపింది. వెల్నెస్ సెంటర్ల అవసరమైన మెడికల్ ఆఫీసర్లు ఇతర పారామెడికల్ సిబ్బంది నియమానికి డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్( డి వో టి) నుంచి ఆమోదం లభించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి శాఖ కార్యదర్శి రోలి సింగ్ డాక్టర్ కావ్య కు ఒక లేఖ రాశారు. ఈ ప్రతిపాదన ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్మెంట్కు పంపగా కొన్ని సవరణలు కోరుతూ ఫైల్ పంపారని ఆ లేఖలో తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కృషి చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ రావు, పెన్షనర్ల నాయకులు వేణుగోపాల్ రావు, మహమ్మద్ మక్బుల్ హుస్సేన్, సత్యనారాయణ, మొహమ్మద్ హుస్సేన్, విజయ్, ఉస్మాని, పోచయ్య, తో పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్లు తో కూడిన మెమోరండం

**జి.నరసింహులు , టి పద్మ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ )** :జేఏసిమెమోరాండంనుజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్కుసమర్పించడం జరిగింది. నరసింహులు విధంగా కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది అయ్యా తెలంగాణ ఉద్యమ పోరాట త్యాగాల చరిత్ర తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1967 నుండి 1968 లోగా మొదలైన ముల్కి ఉద్యమం నుండి 2014 వరకు సాగిన పోరాటాల ఫలితంగా సిద్ధించింది. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో యువ కిశోరాలు 369 మంది మరియు మలిదశ ఉద్యమంలో 1200 మందికి పైగా వీరులు అమరులైనారు. ఈ అమరుల ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిద్రరమైపోయినాయి. ఆర్థికంగా, ఆరోగ్యంగా, వృత్తిపరంగా, నష్టపోయినారు. కావున ఈ ప్రభుత్వమైనా ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది, కావున మా డిమాండ్స్ నెరవేరుస్తారని ఆకాంక్షిస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం.పాల్గొన్నవారు. టి. పద్మ మల్లికల్ మండలం జేఏసీ ప్రధాన కార్యదర్శి , ప్రసన్న జనరల్ సెక్రెటరీ గద్వాల్ ఇంకా తదితరులు పాల్గొనడం జరిగిందిమాండ్లు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలి తెలంగాణ ఉద్యమకారులకు 2500 గజాల ఇంటి స్థలముతో పాటు నాలుగు గదులు ఇల్లు నిర్మించి ఇవ్వాలి తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30,000 రూపాయలు గౌరవేతనాన్ని ప్రతినెల ఇవ్వాలి మలిదశలో అమరులైన 1200 మంది లో కొందరికి సహాయం గత ప్రభుత్వం చేయగా మిగిలిన కుటుంబాలకు 10 లక్షలు నగలు ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వాలి తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ఆర్థిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అమరవీరుల సాంస్కృతి వనం ను 100 ఎకరాలల్లో ఏర్పాటు చేయాలి ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి.తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలి ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారు ఉద్యమకారుల కుటుంబాలకు విద్య ఉద్యోగులలో రాజకీయాలలో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలి ఉద్యమకారులు ఆర్థికంగా, మానసికంగా, అన్ని రకాలుగా నష్టపోయి చేసుకునే వృత్తులు, పనులు పోయినాయి. కనుక వారికి 50 శాతం సబ్సిడీతో కూడిన ఒక కోటి రూపాయల వ్యాపారం నిమిత్తం ఆర్థిక సహాయం ప్రభుత్వమే నేరుగా అందించాలి.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం ,ఉపాధి ,అవకాశాలు కల్పించాలి. సాంస్కృతిక పాలసీని ప్రకటించాలి.తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలి ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల కేంద్రంలోని మరియు చర్లపల్లి, కందెనకుంట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పెండింగ్ ఉండకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం సెంటర్లలో ఉన్న ఇంఛార్జిలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని వెంట వెంటనే ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించాలన్నారు. అన్లోడ్ వెంటనే చేయించాలన్నారు. వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చెయ్యాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికారులు అలసత్వం వహించిన నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో మాట్లాడి వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ధాన్యము కొనుగోలు చేసిన వెంటనేత్వరగా మిల్లర్లకు పంపిస్తామని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడద్దని అన్ని ఏర్పాట్లు లారీ లోడింగ్ అయిన వెంటనే మిల్లలకు పంపుతాం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్ బీర్పూర్ తహసిల్దార్ సుజాత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ బి.ఎస్ లత.**



**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖ చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల దయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ %ఓబీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు.వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు.ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అదనపు, ఎస్పీ భీమ్ రావు వివిధ జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. విప్ చే.. అమరవీరులకు నివాళులు జూన్ 2న ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించనున్న "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో" జగిత్యాల లో పాల్గొననున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లో లక్ష్మణ్ కుమార్ తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం

31 మే 2025




# వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి కలెక్టరేట్ :** నైరుతి రుతుపవనాలు ముందుగా వస్తున్నందున విరివిగా వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలో నైరుతి రుతుపవనాలు వారం ముందుగానే ప్రవేశించిన నేపథ్యంలో విరివిగా వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని జిల్లా యంత్రాంగం అప్రమత్తముగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులుతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని శాఖల జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరాలలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి మరింత సమగ్రంగా, పటిష్టంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) ప్రకారం కార్యాచరణను రూపొందించుకొని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ఫోన్ నంబర్లను మరియు టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చెరువు, కాలువ గట్లను సమన్వయంతో ఉమ్మడిగా తనిఖీ చేసి, వాటి స్థితిగతులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ వారు అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది వైద్య అధికారులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు అప్రమత్తంగా ఉంటూ కావలసిన వైద్య పరికరాలను మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్, అగ్నిమాపక శాఖ, జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ, రెవెన్యూ గ్రామ పంచాయతీ ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది వర్షాకాల నేపథ్యంలో నదీ పరివాహక గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కాజ్‌వేలు రోడ్లపైకి వరద నీరు వచ్చే ప్రాంతాల్లో వాహనాలకు ఆ సమయంలో అనుమతి ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇరిగేషన్, విద్యుత్ (ఏపీ ఈపీడీసీఎల్), రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా చెప్పారు. గత ఏడాది రోడ్డు పైకి వరద నీరు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం రుతుపవనాలు రానున్న సందర్భంగా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని , జిల్లా ప్రజల రక్షణే తమ ముఖ్య బాధ్యతగా భావిస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వైపు వర్ష కాలం వస్తున్నది మంచి విషయమే అయినప్పటికీ కాని, దాని వలన వచ్చే ఉరుములు, మెరుపులు వలన ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. అలాగే పశువులకు కూడా అలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్నవారికి వర్షాలు ఎక్కువగా రానున్నరీత్యా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ఆహార పదార్థాలు, త్రాగు నీరు, మౌలిక సదుపాయాలను సంబంధిత అధికారులు కల్పించాలని ఆదేశించారు. వర్షాలు రానున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు, మండల స్థాయిలో తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, గ్రామ స్థాయిలో పంచాయతీ అధికారులు ఎలాంటి విపత్తులు జరగకుండా పూర్తి బాద్యత తీసుకోవాలన్నారు. వర్షా కాలంలో పాఠశాలలు ప్రారంభవుతున్న సందర్భంగా పాత బడిన సంక్షేమ వసతి గృహాలలో వున్నా మరమ్మతులను అన్నిటిని పూర్తి చేసిన తరువాత పిల్లలను అందులో ఉండేటట్లు చూడాలని సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో ఆర్డిఓ లు, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట తిరుపతి, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, రాంమోహన్, తిరుపతి డిఎస్పి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ లు, డిపిఓ సుశీలా దేవి, జెడ్పీ డిప్యూటీ సీఈవో, డిఎంహెచ్ఓ, సీపీఓ, ఇరిగేషన్, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు, ఎస్సీ బీసీ ఎస్టీ ఐసిడిఎస్ వెల్ఫేర్ అధికారులు, ఫైర్, మత్స్యశాఖ, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకానికి రూ, 2లక్షల కోట్లు కేటాయించాలి



**నేటి సాక్షి, నారాయణపేట, మే 30 :** గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 2లక్షల కోట్లు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతుసంఘం జిల్లా అధ్యక్షులు అంజిలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వహిస్తున్న తీరును నిరసిస్తూ కలెక్టర్ కి డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల పట్ల, ఉపాధి కూలీల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని, మతోన్మాద జపం చేస్తూ దేశ ప్రజానికాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాది రంగానికి గత సంవత్సరం 90 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రతి సంవత్సరానికి పెంచాల్సిన దానికి బదులుగా ఈ సంవత్సరం 86 వేల కోట్లకు కుదించారు బడ్జెట్లో. ఇది ఏ నీతి అని అడుగుతున్నాం. అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా పేద కూలీలు పెరిగిపోతున్నారు, పట్టణ ప్రాంతాలకు చుట్టుముట్టున్న గ్రామాలని నగరాలలో, పట్టణాలలో విలీనం చేసింద్రు. గ్రామాలలో ఉపాధి పని చేసేవారు కాబట్టి, వాళ్ళందరూ కూడా వ్యవసాయ మీద ఆధారపడినటువంటి వాళ్ళు, కూలి మీద ఆధారపడ్డవారు కాబట్టి వాళ్లకు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జాబ్ కార్డు లేని వారందరికీ జాబ్ కార్డు ఇవ్వాలని, ప్రతి ఉపాధి జంటకు పనిచేసే అన్ని రకాల పని ముట్లు ఇవ్వాలని, పని క్షేత్రాలలో చట్టప్రకారం కనీస సౌకర్యాలు అమలు చేస్తూ రోజుకు కూలి 600 రూపాయలు, 200 దినాలకు పెంచాలనివారం వారం కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. అంతేకాదు ఉపాధి హామీ పథకం సక్రమంగా నడవాలంటే సంవత్సరానికి 2 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో పెట్టాలని, ఇప్పటికైనా ఎక్స్టెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలు మొత్తం ఉపాధి కూలీలకు అమలు చేయాలి. ఇందిరమ్మ ఇళ్లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చే ఐదు లక్షలు కలిపి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. అలాగే పని క్షేత్రాలలో ప్రమాదానికి గురైన వాళ్లకు ఉచిత వైద్యం అందిస్తూ... మరణానికి గురైన వాళ్లకు 10 లక్షలు నష్టపరిహారం ఇస్తూ... ఉన్నవారికి నిరుద్యోగ భృతి కూడా కేటాయించాలని సంఘం డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో కూలీల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫలితంగా భవిష్యత్తులో అత్యధిక సంఖ్యలో ఉన్న వీళ్ళతో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, సాయిబాబా, ఎల్లప్ప ,రేణమ్మ, కిష్టప్ప, గోవింద్, హన్మంతు జిల్లా కార్యదర్శి పవన్, మహేష్, లతోపాటు కూలీలు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎం టి ఓ ఆర్ఎస్ఐ శివ శంకర్




**నేటి సాక్షి,నారాయణపేట, మే 30 :** నారాయణపేట జిల్లా పరిధిలోని పోలీసు వాహన డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి, వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ ( ఎం టి ఓ) శివశంకర్ తెలిపారు. శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఈ లెర్నింగ్ సెంటర్ ఎం టి ఓ ఆర్ ఎస్ ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం టి ఓ శివ శంకర్ మాట్లాడుతూ... జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్, ఎస్ హెచ్ ఓ దగ్గర విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు రాత్రి సమయంలో వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్ణవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యెక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ప్రతిష్టాపన కరపత్రాల విడుదల



**నేటి సాక్షి నారాయణపేట మే 30 :** నారాయణపేట జిల్లాలోని మగనూర్ మండలం తలంకెరీ గ్రామంలో జూన్ 2వ తేదీన జరగబోయే శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు వివిధ దేవతమూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు తలంకెరీ గ్రామస్తులతో కలిసి విడుదల చేసిన మాజీ శాసనసభ్యులు శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనగలరని మాజీ శాసనసభ్యులు శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి గారిని ఆహ్వానించిన తలంకెరీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో గారికి ఘన సన్మానం



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) మే 30 :** బదిలీపై నర్సింహులపేట మండలానికి వచ్చిన నూతన తహసిల్దార్ రమేష్ బాబు గారికి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానం చేసిన నర్సింహులపేట . బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎస్సీసెల్ అధ్యక్షులు మారపంగు వీరన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుకుంటూన్నాము ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు కొండబాత్తిని జగదీశ్వర్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ సురేష్ మాజీ %బాఎ% సెల్ అధ్యక్షులు అడ్వకేట్ తలారి గౌస్ కట్ల నర్సయ్య కట్ల నగేష్ అంబారీష తదితరులు పాల్గొన్నారు

# మురుగు కాలువల్లో చెత్త లేకుండా తొలగించండి

## కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** మురుగు కాలువల్లో ఎక్కడా చేతలేకుండా తొలగించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలో ఎన్.జీ.ఓ కాలనీ, కపిలతీర్థం రోడ్డు, ప్రకాశం పార్క్ రోడ్డు, కె.టి.రోడ్డు తదితర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఉండడంతో సిబ్బందిని మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉదయాన్నే ప్రధాన రహదారుల్లో ముందుగా చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. త్వరలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాబట్టి మురుగునీటి కాలువల్లో ఎక్కడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లలోని చెత్తను తమ కాలువల్లో వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి అందజేయాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ డి.ఈ. వెంకట ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య , తదితరులు ఉన్నారు.

# మక్తల్ ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం



**నేటి సాక్షి, నారాయణ పేట, మే 30 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెళ్తున్న కారును శుక్రవారం మరో కారు ఢీకొట్టిన విషయం తెలిసిందే. షాద్నగర్ సమీపంలోని రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే కారు టోల్ గేట్ను దాటుకుని ముందుకెళ్తాంది. ఇదే సమయంలో ఎదురుగా వస్తున్న ఐ20 కారు ఒక్కసారిగా టర్న్ తీసుకుని రావటంతో రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

# తాజా మాజీ జడ్పీటీసీ కి మాతృ వియోగం



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు తల్లీ ప్రమీల అనారోగ్యం తో మరణించారు. గత కొంత కాలంగా హాస్పిటల్ లో వుంటూ క్యాన్సర్ తో బాధ పడుతున్నరు ఈరోజు సాయంత్రం పూర్తిగా ఆరోగ్యం క్షిణించి తుది శ్వాశ తమ స్వగృహం లో విడిచారని, రేపు ఉదయం ఇరుకుల్లా లోని కరీంనగర్ లో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు